క్లుప్తంగా

17న బక్రీద్ ప్రార్థనలు

శ్రీకాకుళం కల్చరల్ : నగరంలోని జి.టి. రోడ్డులో ఉన్న జామియా మసీదులో ఈ నెల 17న ఉదయం 9 గంటలకు బక్రీద్ ప్రార్థనలు నిర్వహించనున్నట్లు కమిటీ ప్రతినిధులు ఖాన్, బాషా ఒక ప్రకటనలో తెలిపారు. సోమవారం ఉదయం 8.30 గంటలకు జామియా మసీదు వద్దకు అందరూ చేరుకోవాలని కోరారు.

ఎమ్మెల్యేను కలిసిన అధికారులు



ఎమ్మెల్యే ఈశ్వరరావుకు మొక్కను అందజేస్తున్న వెలుగు సిబ్బంది

ఎచ్చెర్ల క్యాంపస్: ఎచ్చెర్ల ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావును ఆయన క్యాంప్ కార్యాలయం బంటుపల్లిలో ఎచ్చెర్ల మండలంలోని పలువురు అధికారులు శనివారం మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేశారు. వెలుగు ఏపీఎం రామ్మూర్తి, సిబ్బంది, ఎచ్చెర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి ఉష, ఆరోగ్య శాఖ సిబ్బంది, మండల పరిషత్ కంప్యూటర్ అపరేటర్లు, గ్రామ సచివాలయ సిబ్బంది ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలిపారు.

విద్యుత్ సరఫరాలో తీవ్ర అంతరాయం!

ఎచ్చెర్ల క్యాంపస్: ఈదురుగాలులతో కూడిన వర్షాలకు విద్యుత్ సరఫరాలో తీవ్ర అంతరాయం ఏర్పడింది. శుక్రవారం సాయంత్రం నుంచి విద్యుత్ అంతరాయం కొనసాగుతోంది. చిన్నపాటి గాలులు వీచినా విద్యుత్ కోత విధిస్తున్నారు. విద్యుత్ లైన్లుకు అడ్డంగా ఉన్న చెట్ల కొమ్మలు, చెట్లు తొలగింపు వంటి పనులు నిర్వహించటంతో అప్రకటిత విద్యుత్ కోత విధిస్తున్నారు. విద్యుత్‌పై ఆధారపడే గృహోపకరణాలు, పిండి మిల్లులు వంటి నిర్వాహకులు ఇబ్బంది పడుతున్నారు. ఇన్వర్టర్లు కూడా చార్జింగ్ సైతం సాధ్యం కాని పరిస్థితి నెలకొంది.

పెండింగ్ పనులు పూర్తిచేయాలి



రికార్డులు పరిశీలిస్తున్న ఎమ్మెల్యే ఈశ్వరరావు

రణస్థలం: ఎచ్చెర్ల నియోజకవర్గంలోని అన్ని గ్రామాలకూ తాగునీరు సౌకర్యం కల్పించాలని ఎచ్చెర్ల ఎమ్మెల్యే ఎన్.ఈశ్వరరావు అన్నారు. మండలంలోని బంటుపల్లిలో గల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆర్‌డబ్ల్యూఎస్, ఆర్ అండ్‌బీ అధికారులతో తాగునీటి కల్పన, రహదారుల పనులపై శనివారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామాల్లో తాగునీటి సమస్య ఉత్పన్నం కాకూడదని, పెండింగ్‌లో ఉన్న పనులు సత్వరమే పూర్తిచేయాలన్నారు. నియోజకవర్గంలో పెండింగ్‌లో ఉన్న రహదారులు పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డీఈ సూర్యనారయణ, ఏఈ భాగ్యలక్ష్మి, జేఈ రేవతి, డీఈ గణపతిరావు, ఏఈఈ విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలలకు పుస్తకాల సరఫరా



పుస్తకాలను అందజేస్తున్న దృశ్యం

శ్రీకాకుళం రూరల్: మండల పరిధిలోని అన్ని ప్రభుత్వ ప్రాథమిక, జిల్లా పరిషత్, ఎంపీయూపీ పాఠశాలలకు పుస్తకాలను త్వరితగతిన చేరవేస్తున్నట్లు ఎంఈఓ కృష్ణారావు శనివారం తెలిపారు. ఈ నెల 13 నుంచే పంపిణీ ప్రక్రియ ప్రారంభించామన్నారు. 1వ తరగతి నుంచి పదో తరగతి పుస్తకాలను సరఫరా చేస్తున్నట్లు చెప్పారు.

ఎమ్మెల్యేను కలిసిన ఉద్యోగ సంఘ ప్రతినిధులు



ఎమ్మెల్యే శంకర్‌ను సత్కరిస్తున్న ఏపీ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం ప్రతినిధులు

శ్రీకాకుళం (పీఎన్‌కాలనీ): శ్రీకాకుళం నియోజకవర్గ ఎమ్మెల్యే గొండు శంకర్‌ని ఆంధ్రప్రదేశ్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షురాలు అలికాన రాజేశ్వరి, నాయకులు కలిశారు. నగరంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శనివారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి దుశ్శాలువతో సత్కరించారు. కార్యక్రమంలో కిల్లారి నారాయణరావు, కూన వెంకట్, రానా ప్రతాప్, సూర్యచంద్ర, తులసీరావు, జయమ్మ, సుందర్‌రాణా, కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

కల్యాణ వెంకన్నకు పూజలు



నగరంలోని కలెక్టర్ బంగ్లా వద్ద కల్యాణ వేంకటేశ్వర స్వామికి శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు బూరాడ వంశీకృష్ణమాచార్యులు ఆధ్వర్యంలో సుప్రభాతసేవ, అష్టోత్తర శతనామాలచే భక్తుల గోత్రనామాలతో పూజలు జరిగాయి. ఆలయ కమిటీ భక్తులచే నగరవీధుల హరినామ సంకీర్తనలు, సామూహిక విష్ణు సహస్ర నామ పారాయణలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ సభ్యులు మంత్రి యోగేశ్వరరావు, బెహరా నాగేశ్వరరావు, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

–శ్రీకాకుళం కల్చరల్

తులసిమాలలతో అలంకరణ



నగరంలోని చిన్నబజారులోని దూదివారి వేంకటేశ్వర స్వామికి శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు శ్రీనివాసాచార్యులు ఆధ్వర్యంలో సుప్రభాతసేవ, అష్టోత్తర శతనామాలు, భక్తుల గోత్రనామాలతో పూజలు జరిగాయి. సామూహిక విష్ణు సహస్ర నామ పారాయణ అనంతరం స్వామికి పూలు, తులసిమాలలతో అలంకరించారు.

–శ్రీకాకుళం కల్చరల్

కల్యాణోత్సవానికి వేళాయె..



గార మండలం బూరవెల్లి గ్రామంలో ప్రసిద్ధ లక్ష్మీనృసింహస్వామి వార్షిక కల్యాణోత్సవం సోమవారం రాత్రి వైభవంగా నిర్వహిస్తున్నామని ఉత్సవ కమిటీ ప్రతినిధులు ఒక ప్రకటనలో తెలిపారు. సోమవారం నుంచి ఐదు రోజులు పాటు జరిగే ఈ ఉత్సవాల్లో ఉదయం నుంచి వైదిక కార్యక్రమాలు, సాయంత్రం గరుడ వాహనంపై స్వామివారి ఉత్సమూర్తుల ఊరేగింపు అనంతం అనంతరం కల్యాణోత్సవం జరుగుతుందని ప్రధానార్చకులు అరవెల్లి సీతారామస్వామి పేర్కొన్నారు.

– గార

ప్రజల పక్షాన నిలబడదాం

● ఎచ్చెర్ల మాజీ ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే కిరణ్ కుమార్



సమావేశానికి హాజరైన ఎచ్చెర్ల మండల వైఎస్సార్‌సీపీ శ్రేణులు

రణస్థలం: ప్రజల మంచి కోసం పాటుపడదామని, వైఎస్సార్‌సీపీ శ్రేణులు నిరాశ చెందవద్దని ఎచ్చెర్ల మాజీ ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ అన్నారు. మండలంలోని పాతర్లపల్లి గ్రామంలోని వైఎస్సార్‌సీపీ క్యాంప్ కార్యాలయంలో ఎచ్చెర్ల మండల నాయకులతో శనివారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇటీవల జరిగిన సారవత్రిక ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీకి సహకరించి ఓట్లు వేసిన ప్రజలు, నాయకులు, కార్యాకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజా సమస్యలపై నిత్యం పోరాటం సాగిద్దామని, సమష్టిగా పని చేద్దామన్నారు. కార్యకర్తలు ఎవరూ అధైర్యపడవద్దని, ఏ సమయంలోనైనా మీకు అండగా ఉంటానన్నారు. స్థానిక సంస్థల్లో మన బలమే ఎక్కువగా ఉందని మనోధైర్యం కల్పించారు. ఎవరు ఎన్ని చేసినా, భయపెట్టినా, ప్రలోభ పెట్టినా ఎంపీటీసీలు, జెడ్పీటీసీలు, సర్పంచ్‌లు, ఎంపీపీలు గట్టిగా నిలబడి ప్రజల పక్షాన నిలబడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎచ్చెర్ల మండల నాయకులు సనపల నారాయణరావు, జరుగుళ్ల శంకరరావు, బల్లాడ జనార్దన్‌రెడ్డి, ముద్దాడ శంకరరావు, మూగి శ్రీరాములు, బెండు రామారావు, నక్క కృష్ణమూర్తి, యండపల్లి ఈశ్వరరావు, బొడ్డేపల్లి సుధాకర్, అంబటి రాంబాబు, కొత్తకోట సూర్యారావు తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర గ్రంథాలయ అభివృద్ధికి కృషి



పాఠకులు, నిరుద్యోగులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే శంకర్

శ్రీకాకుళం అర్బన్: జిల్లా కేంద్ర గ్రంథాలయాన్ని శ్రీకాకుళం నియోజకవర్గ ఎమ్మెల్యే గొండు శంకర్ శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి బుర్రి కుమార్‌రాజా పుష్పగుచ్ఛంతో స్వాగతం పలికారు. ముందుగా ఎమ్మెల్యే పాఠకులతో మాట్లాడుతూ సౌకర్యాలపై ఆరా తీశారు. నిరుద్యోగ అభ్యర్థులు తమ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు. దీనిపై ఆయన స్పందిస్తూ గ్రంథాలయంలో ఫ్యాన్లు, మరుగుదొడ్లు, కంప్యూటర్లను రెండు రోజుల్లో బాగు చేయించి అందుబాటులోకి తెస్తానని హామీ ఇచ్చారు. దాతలు ముందుకు వచ్చి గ్రంథాలయంలో మౌలిక సదుపాయాల కల్పనకు సహకరిస్తే వారిని ప్రత్యేకంగా అభినందిస్తామన్నారు. గ్రంథాలయాలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఎమ్మెల్యే పిలుపుకు స్పందిస్తూ మాజీ కౌన్సిలర్ కెల్లా కొండలరావు రూ.10 వేలు, శ్రీశయన సంఘం జిల్లా అధ్యక్షుడు మండల మన్మథరావు రూ.10 వేలు, పేట పద్మ రూ.5 వేలు విరాళంగా ప్రకటించారు. కేంద్రమంత్రి రామ్మోహన్నాయుడు సహకారంతో అభ్యర్థులకు మరిన్ని పోటీ పరీక్షల పుస్తకాలను అందుబాటులో ఉంచుతామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. కార్యక్రమంలో టీడీపీ నగర అధ్యక్షుడు మాదారపు వెంకటేష్, నాయకులు నాగేంద్రయాదవ్, తోనంగి వెంకన్న, బోర బీన, బుర్రి మధు, దుంగ శ్రీధర్, కవ్వాడి సుశీల, పాండ్రంకి శంకర్, సిరిపురపు హరి, రాయిపల్లి అర్జున్, డిప్యూటీ లైబ్రేరియన్ వి.వి.జి.ఎస్.శంకరరావు, లైబ్రేరియన్ భాస్కర్ రాజా తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే గొండుకు అభినందనలు

శ్రీకాకుళం న్యూకాలనీ: శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్‌ను శ్రీకాకుళం డిస్ట్రిక్ట్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ ప్రతినిధులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. శనివారం ఎమ్మెల్యే నివాసానికి బ్యాడ్మింటన్ సంఘ చైర్మన్ నటుకుల మోహన్, కార్యవర్గ సభ్యులు అనుమంచిపల్లి వేణుగోపాలరావు, రెడ్డి గిరిజా శంకర్, రౌతు సూర్యనారాయణ, నక్క రామకృష్ణ, అజయ్ చక్రవర్తి, గండేపల్లి జగన్నాథరావు, సునీల్, సన్నీ, రాము తదితరులు వెళ్లి అభినందనలు తెలియజేశారు. జిల్లాలో బ్యాడ్మింటన్ అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చినట్టు సంఘ ప్రతినిధులు తెలిపారు.

పకడ్బందీగా ఘన వ్యర్థాల నిర్వహణ



మాట్లాడుతున్న పలాస మండల ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్ నాయుడు

కాశీబుగ్గ: ఘన వ్యర్థాల నిర్వహణపై ప్రతిఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని పలాస మండల ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్ ఎస్.వి.ఎస్.ఎస్.నాయుడు అన్నారు. న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు పలాస బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పలాస–కాశీబుగ్గ మున్సిపల్ కార్యాలయ సమావేశ మందిరంలో శనివారం న్యాయవాదులు, మున్సిపల్, శానిటేషన్ సిబ్బందితో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఘన వ్యర్థాలను సరైన పద్ధతిలో ఉపయోగించుకోకపోవడం వల్ల పర్యావరణం కలుషితమై వ్యాధులు ప్రబలుతున్నాయని చెప్పారు. ఈ పరిస్థితి మారాలన్నారు. సీనియర్ న్యాయవాది బి.కె.ఆర్.పట్నాయక్ మాట్లాడుతూ పలు సూచనలు చేశారు. సమావేశంలో సీనియర్ న్యాయవాదులు ఎల్.చంద్రశేఖర్, బెండి కాళిదాస్, బార్ అసోసియేషన్ జాయింట్ సెక్రటరీ జి.ఎం.ఎస్.అనిల్‌రాజ్, వైస్ ప్రెసిడెంట్ ఫయాద్ అహ్మద్, కొమర దేవరాజు, బమ్మిడి కృష్ణారావు, శ్యామ్, నాగు, రవి, ఆర్ఐ నిరంజన్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

వేంకటేశ్వరునికి అభిషేకాలు



పూజలందుకుంటున్న స్వామివారు

శ్రీకాకుళం కల్చరల్: నగరంలోని మొండేటివీధిలోని వేంకటేశ్వర స్వామి ఆలయంలో శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు శ్రీనివాసశర్మచే ఉదయం స్వామివారికి అభిషేకాలు, సుప్రభాతసేవ, అష్టోత్తర శతనామా లు, భక్తుల గోత్రనామాలతో పూజలు జరిగాయి. అనంతరం ప్రత్యేకంగా అలంకరించారు

విద్యార్థులకు పుస్తకాల పంపిణీ



పుస్తకాలు అందజేస్తున్న హెచ్ఎం

శ్రీకాకుళం న్యూకాలనీ: శ్రీకాకుళం నగరంలోని ప్రభుత్వ బాలికోన్నత పాఠశాలలో శనివారం విద్యార్థులకు పాఠ్యపుస్తకాలను పంపిణీ చేశారు. స్టూడెంట్ కిట్స్‌తో సంబంధం లేకుండా హెచ్ఎం ఎం.వాగ్దేవి తరగతుల వారీగా విద్యార్థులకు పుస్తకాలు అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

ముగిసిన ప్రథమ చికిత్స శిక్షణ



సర్టిఫికెట్లతో విద్యార్థులు

శ్రీకాకుళం కల్చరల్: రెడ్‌క్రాస్ స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌లో మూడు రోజులుగా నిర్వహిస్తున్న ప్రొఫెషనల్ ప్రథమ చికిత్స శిక్షణ శనివారంతో ముగిసింది. రెడ్‌క్రాస్ చైర్మన్ పి.జగన్మోహనరావు చేతుల మీదుగా విద్యార్థులకు సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. కార్యక్రమంలో సెక్రటరీ బి.మల్లేశ్వరరావు, ఏఓ నర్సింగరావు, మేనేజర్ గుణాకరరావు, మేనేజింగ్ కమిటీ సభ్యులు చిన్మయరావు తదితరులు పాల్గొన్నారు.

పిల్లలు బడికి.. పెద్దలు పనికి..



విద్యార్థులు, అధికారులతో కలిసి ర్యాలీ నిర్వహిస్తున్న డీఈవో వెంకటేశ్వరరావు

శ్రీకాకుళం న్యూకాలనీ: బడిఈడు పిల్లలందరూ పాఠశాలలోనే ఉండాలని జిల్లా విద్యాశాఖాధికారి కె.వెంకటేశ్వరరావు అన్నారు. పాఠశాలలు పునఃప్రారంభమైన నేపథ్యంలో డీఈవో, సమగ్ర శిక్ష సెక్టోరియల్ అధికారులు, శ్రీకాకుళం మండల విద్యాశాఖ అధికారి ఎస్.కృష్ణ తదితరులు విద్యార్థులతో కలిసి శనివారం చాపలవీధిలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డీఈవో మాట్లాడుతూ 6 నుంచి 14 ఏళ్ల వయసుగల బాలలంతా నిర్బంధ ఉచిత పాఠశాల విద్య అభ్యసించాలన్నారు. చిన్నారులను పనిలో పెట్టుకుంటే చర్యలు తప్పవని హెచ్చరించారు. బాల్యాన్ని హరించే హక్కు తల్లిదండ్రులకు లేదన్నారు. బాలల హక్కులను కాపాడాల్సిన బాధ్యత తల్లిదండ్రులు ఉపాధ్యాయులపై ఉందన్నారు. బడిలో చేర్పించడం కోసం లైన్ డిపార్ట్‌మెంట్ అధికారులతో ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తున్నామన్నారు. పోటీప్రపంచానికి అనుగుణంగా డిజిటల్ విద్యను ప్రభుత్వం అందుబాటులోకి తీసుకొచ్చిన నేపథ్యంలో చిన్నారులంతా చక్కగా చదువుకోవాలని జిల్లా ప్రత్యామ్నాయ పాఠశాల కోఆర్డినేటర్ పూడి జనార్దనరావు తెలిపారు. కార్యక్రమంలో సహిత విద్య జిల్లా కోఆర్డినేటర్ బుడుమూరు గోవిందరావు, సింహాద్రి నీరజ, నలినీకాంత్, వెలమల ఉమా, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నిబంధనలకు అనుగుణంగా ప్రైవేటు స్కూళ్ల నిర్వహణ



రికార్డులను పరిశీలిస్తున్న ఎంఈఓ అప్పారావు

ఇచ్ఛాపురం: ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా ప్రైవేటు పాఠశాలలను నిర్వహించాలని ఎంఈఓ కె.అప్పారావు యాజమాన్యాలకు సూచించారు. ఇచ్ఛాపురం పట్టణంలోని స్వర్ణభారతి, రవీంద్రభారతి, హెబ్రోన్ పాఠశాలలను శనివారం సందర్శించి రికార్డులు పరిశీలించారు. కొత్తగా చేరే ప్రతి విద్యార్థి వివరాలను ఆన్‌లైన్‌లో విధిగా నమోదుచేయాలని సూచించారు. కార్యక్రమంలో ప్రభుత్వోన్నత పాఠశాల హెచ్ఎం ఎన్.విశ్వనాథం, మండల విద్యా వనరుల కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

నేడు జానపద కళాకారుల ఆత్మీయ కలయిక

పలాస: కాశీబుగ్గ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఆదివారం ఉదయం 10 గంటలకు జానపద కళాకారులు, వృత్తి కళాకారుల ఆత్మీయ కలయిక నిర్వహించనున్నట్లు రంగోయి గ్రామానికి చెందిన గిడుగు రామ్మూర్తి తెలుగు భాషా, జానపద కళాపీఠం వ్యవస్థాపక అధ్యక్షుడు బద్రి కూర్మారావు ఒక ప్రకటనలో తెలిపారు. జానపద కళలపై ఇష్టాగోష్టి ఉంటుందని పేర్కొన్నారు. ప్రతి ఒక్క కళాకారుడు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

సామాజిక సేవలో రోటరీ క్లబ్



స్వర్గధామం వద్ద రోటరీ ప్రతినిధులు

కంచిలి: సామాజిక సేవలో రోటరీ క్లబ్ ముందుంటుందని రోటరీ డిస్ట్రిక్ట్ గవర్నర్ ఆర్.వి.సుబ్బారావు(దత్త) అన్నారు. కంచిలి పంచాయతీ మఠం కంచిలిలోని రోటరీ నిధులతో అభివృద్ధి చేసిన స్వర్గధామాన్ని శనివారం ప్రారంభించారు. స్వర్గధామం అభివృద్ధికి స్థానిక వ్యాపారి కొత్తకోట నాగరాజు తన తండ్రి సర్వేశ్వరరావు జ్ఞాపకార్థం రూ.10లక్షలు కేటాయించగా, మరికొందరు దాతల సాయంతో గేటు, స్నానాల గది, ఇతర అభివృద్ధి పనుల్ని చేపట్టారు. అదేవిధంగా స్థానిక పీహెచ్‌సీ రోగుల సౌకర్యార్థం 10 కుర్చీలను కేటాయించారు. కార్యక్రమంలో రోటరీ అసిస్టెంట్ గవర్నర్ ఆర్.దినేష్‌కుమార్, దాత కొత్తకోట నాగరాజు, ఎంపీపీ పైల దేవదాస్‌రెడ్డి, సర్పంచ్ ఎల్.లక్ష్మి, వైఎస్సార్ సీపీ నేత ఇప్పిలి కృష్ణారావు, టీడీపీ నేతలు జగదీష్ పట్నాయక్, బంగారు కురయ్య, రోటరీ క్లబ్ అధ్యక్షుడు దుద్ది శ్రీనివాసరావు, సెక్రటరీ పి.వి.కృష్ణారావు, కోశాధికారి కొద్ర రవికుమార్, రోటరీ సభ్యులు ఇప్పిలి ప్రవీణ్‌కుమార్, పూనా రజనీకాంత్, కొంచాడ సోమేశ్వరరావు, కొంచాడ లక్ష్మణరావు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న తప్పెటగుళ్ల ప్రదర్శన



కళాకారుల ప్రదర్శన

వజ్రపుకొత్తూరు రూరల్: శ్రీకాకుళంలో జరుగుతున్న ఎస్ఎఫ్ఐ రాష్ట్ర విద్య, వైజ్ఞానిక శిక్షణ తరగతుల నేపథ్యంలో శనివారం సిక్కోలు జానపద కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీకాకుళం గుండె చప్పుడు తప్పెటగుళ్ల ప్రదర్శనతో ఉద్దాన కళాకారులు అలరించారు. అనంతరం కళాకారులకు నిర్వాహకులు జ్ఞాపికలు అందజేశారు. కార్యక్రమంలో తప్పెటగుళ్ల కళాగురువులు కొనారి హేమసూదన్, పాలిన శంకరరావు, కళాకారులు గణేష్, సాయి, దొరబాబు, కాశీ, బన్నీ పాల్గొన్నారు.

సాక్షి
సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
శ్రీకాకుళం
9912220343
Office mail : sklmadvt@gmail.com